# మూలకణ దానం
# భావి చికిత్సలకు ఆధారం

**తేలప్రోలు(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే :** బ్లడ్ క్యాన్సర్ తదితర ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో కీలక పాత్ర పోషించే మూలకణాలను దానం చేయడం ప్రాణదానంతో సమానమని వివేకానంద యూత్ ట్రస్ట్ అధ్యక్షుడు వైట్ల కృష్ణ ప్రసన్న అన్నారు. మంగళవారం ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా విభాగం వారు నిర్వహించిన 'మూలకణ దానం- అవగాహన' సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. మూలకణాలను దానం చేయడం ఎలాంటి ప్రమాదాలు లేని సులువైన ప్రక్రియ అని ఆయన చెప్పారు. ఆసక్తి గల వారు మూలకణ సేకరణ కేంద్రాలు, సంస్థల వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. బ్లడ్ క్యాన్సర్ రోగులకు, ఇతర ప్రాణాంతక వ్యాధిగ్రస్థులకు సహాయపడవచ్చని వివరించారు. అనంతరం కళాశాలకు చెందిన 451మంది విద్యార్థులు మూలకణ దాతలుగా నమోదు చేయించుకున్నారు. కళాశాల జాతీయ సేవావిభాగం సమన్వయకర్త వీరవల్లి శ్రీహరి కార్యక్రమానికి పర్యవేక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జీవీకేయస్వీ.ప్రసాద్ విద్యార్థులను అభినందించారు.